## 10 హెచ్‌పీతో వ్యవసాయం చేయలేం..



గార్ల: 10 హెచ్‌పీ మోటరుతో రైతులు వ్యవసాయం చేయలేరు. మోటరు సరిపడా కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్ లేవు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నడు. రైతుబంధు, రైతు బీమా తదితర అనేక పథకాలు అందించి అండగా నిలిచిండు. అందరూ సంతోషంగా ఉన్న తరుణంలో పానకంలో పుడకలా కాంగ్రెస్ నాయకులు మాట్లాతుండు. రేవంత్‌రెడ్డి మాయ మాటలు చెప్పి, ప్రజల ఓట్లు లాగాలని చూస్తున్నడు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరు. ఓటు వేయారు. సీఎం కేసీఆర్ చెప్పిన మాట నెరవేరుస్తారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం వస్తది. కేసీఆర్ సీఎం అవుతడు.

*–షేక్ రసూల్, విద్యుత్ మోటరు మెకానిక్, గార్ల*

# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## 10హెచ్‌పీ మోటర్లు పెట్టే స్థోమత మాకు లేదు



చిన్నగూడూరు : గ్రామాల్లో సాగు చేసుకునే చిన్న, సన్నకారు రైతుకు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకునే స్థోమత లేదు. కాంగ్రెసోళ్లు 3గంటల కరెంటు చాలు, 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెబుతున్నరు. ఇది ఎంతవరకు సాధ్యం. ఉన్న మోటర్లను అడ్డికి పావుసేరుకు అమ్ముకొని వేలకు వేలు పెట్టి కొత్త మోటర్లను కొంటే కాంగ్రెసోడు డబ్బులు ఇస్తాడా.? రైతుల జీవితాలతో ఆడుకోవద్దు. 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో పడ్డకష్టాలు చాలు. ఇప్పుడు కొత్తకొత్త ఆలోచనలతో మా జీవితాలతో ఆడుకోవద్దు. కేసీఆర్ ప్రభుత్వం 24గంటల కరెంటు ఇస్తాంది. రైతుబంధు అందుతున్నది. కాళేశ్వరం జలాలతో చెరువులు, కుంటలు నిండి వ్యవసాయం పండుగలా సాగుతున్నది. ఇంతకంటే ఇంకేం కావాలి. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి ఆయితేనే రైతులు, ప్రజలు బాగుపడతరు. కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలు తప్పవు.

*–వంగ వెంకన్న, రైతు, చిన్నగూడూరు*



## ధరణితో 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి

నర్సింహులపేట: ధరణితో ఒకరి భూమి కొనాలన్నా, మరొకరికి అమ్మాలన్నా రిజిస్ట్రేషన్ 15 నిమిషాల్లోనే పూర్తవుతుంది. నా భూమి వేరే వ్యక్తి పట్టా చేయించుకునే అవకాశం లేదు. ధరణి ద్వారా లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. గతంలో రైతులు పట్టా చేయించుకోవాలంటే రోజుల తరబడి పట్వారీలు, తాసీల్దార్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. తిరిగినా డబ్బులు ఇవ్వనిదే పని కాకపోయేది. ధరణి ద్వారా ఇప్పుడు రైతులకు అలాంటి ఇబ్బందులు లేవు. కాంగ్రెస్ నాయకులు తమ స్వార్థం కోసం రైతులను మళ్లీ తాసీల్దార్లు, పట్వారీల చుట్టూ తిప్పాలనే ఉద్దేశంతో ధరణిని రద్దు చేస్తామని చెప్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతుబంధు బంద్ అయితది. వాళ్ల దోపిడీ రాజ్యానికి రైతులు బలి కావాల్సిందే. ధరణితో రైతులకు ఏం ఇబ్బందులు లేకుండా నేరుగా రైతుబంధు డబ్బులు మా ఖాతాల్లో పడుతున్నాయి. మధ్యవర్తులు లేకుండా మేమే బ్యాంకులకు వెళ్లి డబ్బులు తీసుకుంటున్నాం. ధరణి ఉండాలె. కేసీఆరే మూడో సారి ముఖ్యమంత్రి కావాలె.. కారు గుర్తుకే ఓటు వేస్తాం.

*–కొండ్రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతు, నర్సింహులపేట*

## 10 హెచ్‌పీ మోటర్లతో ట్రాన్స్‌ఫార్మర్లు కాల్తయ్



బయ్యారం: రైతులు వ్యవసాయానికి 10 హెచ్‌పీ మోటర్లు వాడితే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. 'రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వినియోగించుకోవచ్చు.. మూడు గంటల కరెంట్ చాలు' అంటున్నారంటే కాంగ్రెసోళ్లకు వ్యవసాయంపై అవగాహన లేనట్టె. 10 హెచ్‌పీ మోటరు, మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులందరూ ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తరు. ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి కాలిపోవా..? 10 హెచ్‌పీ మోటరంటే ఖర్చు తడిసి మోపడైతది. రైతులకు ఆర్థిక భారం తప్పదు. వాటితో వ్యవసాయం కుదరని పని. ఇప్పుడు ఉన్నట్లుగానే 24 గంటల కరెంటు, 3, 5 హెచ్‌పీ మోటర్లు వినియోగిస్తేనే ఎవుసం సాఫీగా సాగుతది. రైతులు పంటలు భాగా పండించుకుంటారు. రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు కాంగ్రెసోళ్లు గిట్ల మాట్లాడుతుండ్రు. ఇక ఒట్లేస్తే ఇంకేమైనా ఉన్నద. ఇబ్బంది పడాల్సిందే.

*–కీర్తి ఉదయ్, మోటర్ మెకానిక్, బయ్యారం*

## కరెంట్ షాక్ కొట్టే రోజులు రావద్దు



నర్సింహులపేట : గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ సరిగా రాక రాత్రిపూట పొలం కాడికి పోయి మోటర్లు పెట్టేటోళ్లం. పొలానికి నీళ్లు పెట్టేందుకు ఆరగంటకు ఒకసారి లేచి చూసేటోడిని. లో వోల్టేజీతో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్టాటర్లు కాలిపోతుండే. మరమ్మతులు చేసుకొని వచ్చే సరికి పంట ఎండిపోతుండే. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నాడు. ఎప్పుడు నీళ్లవసరం ఉంటే అప్పుడు పోయి మోటర్ స్టార్ట్ చేస్తా. కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నరు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు వచ్చి 3 గంటల కరెంట్ ఇచ్చి రైతులను మోసం చేయాలని చూస్తున్నది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు 24 గంటల కరెంట్ ఇయ్యరు. పాత రోజులు వస్తయి. అప్పుడు గోస తప్పదు. అందుకే కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉంటే ఏ గోసా ఉండదు.

*–కుల్లా యాకయ్య, రైతు, కొమ్ములవంచ*

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- సారును, కారును గుర్తుంచుకోవాలి
- తల్లిదండ్రులు లేని నాకు కేసీఆర్ ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిండు
- ఓటు వేసి ఆశీర్వదించండి
- ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి
- పట్టణంలో ఇంటింటి ప్రచారం
- దండం పెట్టి ఓట్లు అభ్యర్థించిన బడే



ప్రచారంలో భాగంగా టీస్టాల్ వద్ద టీ చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి

ములుగురూరల్, నవంబర్ 25 : ములుగుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన మంచి, సారును, కారు గుర్తును గుర్తుంచుకొని ఓట్లు వేయాలని ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలతో పాటు ఇంటింటి ప్రచారం చేపట్టారు. అవ్వ, అక్క, చెల్లె, అన్న, తమ్మి, బాపు అంటూ ఆప్యాయంగా పలుకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని దండం పెట్టి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ ములుగును జిల్లాగా చేసి అన్ని రం గాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. నాటికి, నేటికి ములుగు ఎంతో మారిందని, ఈ మార్పు వెనుక కేసీఆర్ కృషి ఎంతో ఉందన్నారు. తల్లిదండ్రులు లేని పేదింటి బిడ్డనైన నాకు సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా గొప్ప అవకాశం ఇచ్చి బీఆర్‌ఎస్ తరుపున ఎన్నికల బరిలో నిలిపారన్నారు. తనకు దీవెనలు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉద్యమాల కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఇల్లు నాకు పుట్టినిల్లని, ప్రజలంతా తన కుటుంబమే అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచిన సీతక్క ములుగులో చేసిన అభివృద్ధి ఆవగింజైనంత కూడా లేదన్నారు. చేసిందంతా బీఆర్‌ఎస్సే అన్నారు.

### మంచిని గుర్తించి ఓటెయ్యాలి

ములుగుకు సీఎం కేసీఆర్ చేసిన మంచిని గుర్తించి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని నాగజ్యోతి అన్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్య, వైద్యం ములుగులో కనుచూపు మేర కానరాలేదన్నారు. స్వరాష్ట్రంలో పేదల ఆరోగ్య రక్షణ నిమిత్తం వైద్యాన్ని సీఎం కేసీఆర్ బలోపేతం చేసి ములుగు దవాఖానను అప్‌గ్రేడ్ చేశారన్నారు. మన ఊరు–మన బడితో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతున్నదన్నారు. ప్రచారంలో ఎంపీపీ గంద్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, మాజీ ఎంపీపీ మస్రగాని వినయ్‌కుమార్, ఎంపీటీసీ సమ్మయ్య, నా యకులు గజ్జి నగేశ్, దూడబోయిన శ్రీనివాస్, దొడ్డిపెల్లి రఘుపతి, గడ్డమీది భాస్కర్, కోగిల మహేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**REAL ESTATE**



★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316686

**వ్యవసాయ భూమి అమ్మబడును**

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మీపూర్, పరకాల–హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

**FLATS FOR SALE**



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832
NTW-321472

**LOST PASSPORT**

BANGALORE GOPI, S/o. NAIDU GANGULA BANGALORE, Passport Number: E863497, Date of Issue: 22-11-1988, Place of Issued: Hyderabad, My Passport Lost while Shifting my House from Kazipet to Siddarth Nagar.

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565